తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, నవంబర్ 16, 2025 | సంపుటి-1 సంచిక-334 పేజీలు-9
The Largest Readers Local Digital Daily

ధాన్యం డబ్బులు
## చెల్లింపులో వేగం పెంచాలి

- 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు
- కొనుగోళ్లల్లో ఇంకా వేగం పెరగాలి
- ట్యాగ్ చేసిన మిల్లులకే ధాన్యం తరలించాలి
- కొనుగోళ్ల పర్యవేక్షణకై పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




2



# లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కొని బీఆర్ఎస్‌ను బద్నాం చేసింది

- కెసిఆర్ తోనే కవిత కు సమాజంలో గుర్తింపు
- హరీష్, కేటీఆర్‌లను విమర్శిస్తే ఊరుకోం
- కవిత వ్యాఖ్యలను తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తోంది
- కవిత పై బిఆర్ఎస్ నేతల ఫైర్

### కవితది జనంబాట కాదు జనంలేని బాట

### బిఆర్ఎస్ తోనే ఎంపి, ఎమ్మెల్సీ అయింది

లిక్కర్ స్కామ్ లో ఇరుక్కొని బిఆర్ఎస్ ను బద్నాం చేసిన కవిత బిఆర్ఎస్ పై విమర్శలు చేయడం సిగ్గు చేటు. జాగృతి కవిత ది జనంబాట కాదు... జనంలేని బాట అని మెదక్ బిఆర్ఎస్ నేతలు,మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు , నాయకులు, న్యాయవాది జీవన్ రావు ఫైర్ అయ్యారు. శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకర్లతో మాట్లాడారు. బిఆర్ఎస్ తోనే ఎంపి, ఎమ్మెల్సీ అయిందన్న విషయం మర్చిపోయిన కవిత మతిభ్రమించి మాట్లాడుతుందన్నారు. పార్టీ అధినేత కెసిఆర్ తోనే కవిత కు సమాజంలో గుర్తింపువచ్చిందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలు హరీష్, కేటీఆర్ లని, వారిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పార్టీ పై కవిత వ్యాఖ్యలను తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. కవిత తిన్నింటి వాసాలు లెక్కించే విధంగా, కన్నా తల్లి లాంటి పార్టీని, పార్టీ అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావును విమర్శిస్తూ మాట్లాడడం సిగ్గు చేటన్నారు.

- మెదక్ ప్రతినిధి (సిరి న్యూస్)

వివరాలు 3లో



## రాజీ మార్గమే రాజమార్గం

- స్పెషల్ లోక్అదాలత్‌లో 503 కేసుల రాజీ
- ఇరు వర్గాలను మధ్యం పరస్పర రాజీకి కృషి చేయాలి
- సైబర్ నేరాలు అరికట్టేదిశగా చర్యలు
- 41 కేసుల్లో రూ.11,44,608/-రికవరీ
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

2



## అంతా కవరింగే!

### ఒట్టి మాటలే తప్ప ప్లాస్టిక్ నిషేధం పై

- నిషేధం... కాగితాల్లోనే పదిలం
- గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు..
- ఏ షాపులో చూసినా ప్లాస్టిక్ కవర్లే దర్శనం
- నిబంధనలకు విరుద్ధంగా వినియోగం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- తనిఖీలు చేయడంలో నిర్లక్ష్యం..
- పర్యావరణానికి పొంచిఉన్న ప్రమాదం

4

పర్యావరణానికి ప్లాస్టిక్ పెనుభూతంగా మారింది. ప్లాస్టిక్ కవర్లు మొదలు వాటితో చేసి వస్తువుల విక్రయం వినియోగానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరి జీవితంలో ప్లాస్టిక్ బాగం అయిపోతుంది దీంతో జనారోగ్యానికి పర్యావరణానికి పెనుముప్పుగా మారింది పలు కూరగాయలు టిఫిన్ భోజనం ఏది? తేవాలన్న ప్లాస్టిక్ కవర్ కావాల్సిందే ప్లాస్టిక్ లేనిదే ఏ సరుకు తెచ్చుకోలేం పరిస్థితి ప్లాస్టిక్ నిషేధం విధించిన అవగాహన కల్పించిన వెల్దుర్తి మండల కేంద్రంలో ఫలితం ఇబ్బడి ముబ్బడిగా వాడడం తర్వాత ఎక్కడపడితే అక్కడ పడేయడంతో పట్టణంలో చెత్తకుండీ నాళాలు సైతం పాలిథిన్ కవర్లతో నిండిపోతున్నాయి ఫలితంగా ప్రజారోగ్యానికి పర్యావరణానికి ప్రమాదకరంగా మారుతున్నాయి దీనిపై సిరి ప్రత్యేక కథనం.

వెల్దుర్తి, (సిరి న్యూస్)

## సామాజిక తెలంగాణ సాధనే మా లక్ష్యం

- మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలి
- తెలంగాణలో ప్రశ్నించే గొంతుకగా జాగృతి పనిచేస్తుంది



4

# ధాన్యం డబ్బులు చెల్లింపులో వేగంపెంచాలి

- జిల్లాలో ఇప్పటివరకు 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు
- కొనుగోళ్లల్లో ఇంకా వేగం పెరగాలి
- ట్యాగ్ చేసిన మిల్లులకే ధాన్యం తరలించాలి
- కొనుగోళ్ల పర్యవేక్షణకై పటిష్ట చర్యలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్







**మెదక్ నవంబర్ 15 (సిరిన్యూస్) :** ధాన్యం డబ్బులు చెల్లింపులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం పాపన్నపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాహాసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ముందుగా కేంద్రానికి ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం ఎంత, అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు.ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి...ధాన్యం డబ్బుల చెల్లింపులలో మరింత వేగం పెంచి ముందుకు పోవాలని తెలిపారు.గత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా...ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 27,252 మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. తేమ శాతం వచ్చి కొనుగోలు కి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలన్నారు. అదే విధంగా కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్లన్ని పక్కాగా నిరవ్యహించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా.. స్పెషల్ ఇన్స్పెక్షన్ టీంను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సమాజానికి మార్గదర్శి బిర్సా ముండా



- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్15 (సిరిన్యూస్) :** భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరై బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ... భారత దేశాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా త్యాగాలను, ఆదర్శాలను గుర్తుచేశారు. ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు, స్వాతంత్ర్య పోరాటానికి స్పూర్తి దాయకం అన్నారు. బిర్సా ముండా పోరాటం భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుల్లో ఒక వినూత్న ఘట్టంగా చరిత్రలో నిలిచిపోతరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఈఓ ఎల్లయ్య ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, విద్యార్థులు, సిబ్బంది దళితులు పాల్గొన్నారు.




# రాజీ మార్గమే రాజమార్గం



- స్పెషల్ లోక్అదాలత్‌లో 503 కేసుల రాజీ
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు

**మెదక్ నవంబర్ 15 (సిరిన్యూస్) :** స్పెషల్ లోక్అదాలత్ లో భాగంగా శనివారం మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రాజీ పడదగిన 503 కేసులను సమర్థవంతంగా పరిష్కరించడం జరిగిందని జిల్లా ఎస్పీ డివి.శ్రీనివాస రావు తెలిపారు. ఇరు వర్గాలను సమన్వయం చేస్తూ, పరస్పర రాజీకి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించి కేసులను పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా సైబర్ నేరాలకు సంబంధించిన 41 కేసుల్లో, బాధితులు కోల్పోయిన రూ. 11,44,608/- మొత్తాన్ని తిరిగి వారి ఖాతాల్లో జమ చేయునట్లు సంబంధిత బ్యాంకుల నోడల్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ లోక్అదాలత్ అనేది క్షణికావేశంలో జరిగే చిన్నపాటి వివాదాలు, గొడవలను శాంతియుతంగా పరిష్కరించుకునే అద్భుత వేదిక అన్నారు. కోర్టుల్లో సంవత్సరాల తరబడి నిలిచే కేసులను ఇరు వర్గాల రాజీ ద్వారా పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. రాజీ మార్గమే రాజ మార్గం అనే భావన ప్రతి ఒక్కరిలో పెరగాలని అన్నారు. జిల్లాలో లోక్అదాలత్ విజయవంతం కావడంలో పాత్ర వహించిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్ సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు.

మెదక్



# లిక్కర్ స్కామ్‌లో ఇరుక్కొని బిఆర్ఎస్‌ను బద్నాం చేసింది

- కవిత ది జనంబాట కాదు... జనంలేని బాట
- బిఆర్ఎస్ తోనే ఎంపి, ఎమ్మెల్సీ అయింది
- కెసిఆర్ తోనే కవిత కు సమాజంలో గుర్తింపు
- హరీష్, కేటీఆర్ లను విమర్శిస్తే చూస్తూ ఊరుకోం
- కవిత వ్యాఖ్యలను తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తోంది
- కవిత పై బిఆర్ఎస్ నేతల ఫైర్

**మెదక్ ప్రతినిది:నవంబర్ 15(సిరి న్యూస్) :** లిక్కర్ స్కామ్ లో ఇరుక్కొని బిఆర్ఎస్ ను బద్నాం చేసిన కవిత బిఆర్ఎస్ పై విమర్శలు చేయడం సిగ్గు చేటు.జాగృతి కవిత ది జనంబాట కాదు... జనంలేని బాట అని మెదక్ బిఆర్ఎస్ నేతలు,మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,పట్టణ పార్టీ కన్వీనర్ మామిండ్ల ఆంజనేయులు , నాయకులు, న్యాయవాది జీవన్ రావు ఫైర్ అయ్యారు. శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేకర్లతో మాట్లాడారు. బిఆర్ఎస్ తోనే ఎంపి, ఎమ్మెల్సీ అయిందన్న విషయం మర్చిపోయిన కవిత మతిభ్రమించి మాట్లాడుతుందన్నారు. పార్టీ అధినేత కెసిఆర్ తోనే కవిత కు సమాజంలో గుర్తింపువచ్చిందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి పట్టుకొమ్మలు హరీష్, కేటీఆర్ లని, వారిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబొమని హెచ్చరించారు.పార్టీ పై కవిత వ్యాఖ్యలను తెలంగాణ సమాజం తీవ్రంగా ఖండిస్తోందన్నారు.కవిత తిన్నింటి వాసాలు లెక్కించే విధంగా, కన్నా తల్లి లాంటి పార్టీని, పార్టీ అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావును విమర్శిస్తూ మాట్లాడడం సిగ్గు చేటన్నారు. మీతో ఎవరున్నారు.. ఎవరు మాట్లాడిస్తున్నారు.. అనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయమై మీరు మాట్లాడిన విధానం మీ ట్వీట్లు అవమానకర రీతిలో ఉన్నాయనీ వారు ధ్వజమెత్తారు.పార్టీ పేరు మీద పార్లమెంట్ సభ్యురాలు అయ్యారనీ, మరోసారి అవకాశం ఇస్తే మీ అవినీతి వల్ల నగల దుకాణంలో బ్లాక్ మెయిల్ చేస్తూ అడ్డమైన దందాలు చేసి ప్రజాదారణ కోల్పోయరనీ ఆరోపించారు. 2019లో బిఆర్ఎస్ పార్టీ 100 సీట్లు గెలిస్తే మీరు పోటీ చేసిన నిజామాబాద్ పార్లమెంటు పరిధిలోమీరు ఎందుకు ఓడిపోయారనీ ప్రశ్నించారు. కన్నతల్లి లాంటి పార్టీని అటు తండ్రిని మానసిక క్షోభకు గురి చేస్తూన్నారనీ మండిపడ్డారు. ఎంపీగా ఓడిపోయి తల్లి దగ్గర వెళ్ళి ఏడిస్తే కెసిఆర్ ఎమ్మెల్సీ ఇచ్చి పార్టీ ఆదరణ చూపించారు.అలాంటి పార్టీ మీద మెదక్ వచ్చి ఇష్టం వచ్చినట్టు నోరు పారేసుకుంటారా..? జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత రాష్ట్రంలో సంతోషంగా ఉంది ఇద్దరు మాత్రమే అన్నారు.ఒకరు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాగా మరొకరు కల్వకుంట్ల కవిత అన్నారు. నీ దుర్బుద్ధి, డబ్బు ఆశ తోటి అక్రమ దందాలు ఎన్నో చేసి లిక్కర్ స్కామ్ లో చిక్కుకొని పార్టీని భ్రష్టు పట్టి నాశనం చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు.ఒకవేళ లిక్కర్ స్కాం జరగకపోయి ఉంటే అక్రమ సంపాదన మీద ధ్యాస లేకుంటే పార్టీకి చెడ్డ పేరు వచ్చేది కాదన్నారు. నీ అక్రమ సంపాదన నీ లిక్కర్ స్కాం పార్టీని దెబ్బతీశాయన్నారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు పార్టీని కాపాడుకుంటూ పార్టీ శ్రేణులకు ధైర్యం చెబుతూ ముందుకు పోతా ఉంటే పార్టీని పలచన చేసే మాటలు మాట్లాడతావ,ఇక మీదట ఎక్కడ ఇలాంటి మాటలు మాట్లాడిన యావత్ తెలంగాణలో తగిన బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి తెచ్చుకుంటాన్నారనీ తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. కెసిఆర్ ,కేటిఆర్ హరీష్ రావు మీద దుమ్మెత్తి పోయడానికి మెదక్ వరకు రావాల అని ప్రశ్నించారు. జిల్లాలో ఉన్న సమస్యల మీద ప్రభుత్వన్నీ డిమాండ్ చేయాల్సింది పోయి ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేయడం సిగ్గు చేటుగా ఉందనీ సోయి తప్పి మాటాడుతున్నారని ఆరోపించారు. దీంతో నీ ద్వందనీతి ఏందో అర్థమవుతుంది అన్నారు.రేవంత్ రెడ్డి మెప్పుకోసం, కాంగ్రెస్ పార్టీ మెప్పుకోసం ఇష్టం వచ్చినట్టు మాట్లాడతావ అని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఎమ్మెల్సీ కవిత పూర్తిగా అవగాహన లేదన్నారు.మెదక్ జిల్లాలో కాళేశ్వరం రాకముందు పసుపులేరు హల్దీ వాగు ఎలా ఉండే.ఇప్పుడు ఎలా ఉండి అన్నారు.హల్దీ పరివాహక ప్రాంతం మొత్తం కూడా సస్యశ్యామలమై భూగర్భ జలాలు పెరిగి అద్భుతమైన పంటలుపండు తున్నాయన్నారు.అది మరిచి కాళేశ్వరం మీద అవాక్కులు చవాకులు మాట్లాడతావా అని తీవ్ర స్థాయిలోవిమర్శించారు. హరీష్ రావుకు 400 ఎకరాలు రెడ్డిపల్లి లో ఉందని అసత్యపు,అజ్ఞానపు మాటలు మాట్లాడుతున్నావనీ పేర్కొన్నారు.రెడ్డిపల్లి లో హరీష్ రావు కు 400 ఎకరాలు ఉంటే రైతులకు పంచుదాం రావాలని కవితకు సవాల్ విసిరారు. రెడ్డిపల్లి వద్ద హరీష్ రావుకు 400 ఎకరాలు ఉందని, నిరూపించకపోతే ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ప్రజలను, మీడియాను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తాం ఉందిలన్నారు. ఒకనాడు మెదక్ ఎలా ఉండే కెసిఆర్ వచ్చాక మెదక్ అభివృద్ధి ఎలా ఉందో చూసి మాట్లాడాలి అన్నారు.డబుల్ లైన్ రోడ్ తో మెదక్ అభివృద్ధి చెందింది అన్నారు.రైల్వే లైన్, జిల్లా ఎస్పీ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం, మెడికల్ కళాశాల, 100 పడకల ఆసుపత్రి ఇవన్నీ మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఉన్నప్పుడు. హరీష్ రావు నాయకత్వంలో వచ్చాయి అన్నారు. ఆ అభివృద్ధి నీకు కనపడలేదా అని ప్రశ్నించారు.ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో ప్రశ్నించకుండా, కేవలం బి ఆర్ ఎస్ పార్టీ మీద దుమ్మెత్తి పోయడానికి మెదక్ వచ్చినట్టుగా కనిపిస్తోందని అన్నారు.అసత్య ప్రచారాలు మానుకోవాలని నిజ నిజ తెలుసుకుని మాట్లాడాలని సూచించారూ.జూబ్లీ హిల్స్ ఎన్నికలు పూర్తిగా ఆనాగరికంగా జరిగాయన్నారు .అక్కడ నాయకులను బెదిరింపులకు గురి చేసి లోపర్చుకొని పార్టీలో చేర్చుకొని ఎన్నికలలో గెలిచారన్నారు.ఇంత దౌర్భాగ్యమైన ఎన్నికలు ఎక్కడ జరగలేదు అన్నారు..అలాంటి ఎన్నికల గురించి ఎంపిక ఓడిపోయిన నువ్వు నువ్వు మాట్లాడతావా అన్నారు. జూబ్లీహిల్స్ లో మహిళా మీద రౌడీ పోటీ చేస్తే ఆ ఎన్నికలు మీకు మంచిగా కనిపించియ.. మీరు కూడా మహిళనే కదా అన్నారు. వారి పిల్లల మీద కేసులు పెట్టి పైశాచిక ఆనందం ఈ ప్రభుత్వ పొందింది అన్నారు.2009లో పద్మాదేవేందర్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ చేసింది వాస్తవం అన్నారు.అప్పుడే విదేశాలనుండి వచ్చావు నీకు పూర్తిగా ఉద్యమం గురించి తెలియదు అన్నారు. రాజశేఖర్ రెడ్డి రెండోసారి ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా ఆనాడు ప్రయత్నం చేస్తా ఉంది అన్నారు.ఆ సమయంలో పద్మాదేవేందర్ రెడ్డి. పార్టీని బలోపేతం చేయడానికి చాలా కష్టపడ్డది అన్నారు.మెదక్ కు అభివృద్ధి చెందింది పద్మా దేవేందర్ రెడ్డి వల్లే అన్నారు.రేవంత్ రెడ్డి మెప్పుకోసం, అక్రమ సంపాదన కోసం అక్రమ దందా కోసం ఇంత దిగజారి సోయి తప్పిమాట్లాడతావా....టిఆర్ఎస్ పార్టీని, కేసీఆర్ ను ,కేటీఆర్ ను, హరీష్ రావును విమర్శిస్తే తీవ్రమైన ప్రతిఘటన ఎదుర్కొక తప్పదని కవితను హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో మెదక్ హవెలిఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజయ్య గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు ఆర్కే. శ్రీనివాస్, భీమరి.కిషోర్, వంజరి.జయరాజ్ మాయ మల్లేశం,నాయకులు ప్రభు రెడ్డి,జుబెర్ అహ్మద్, శ్రీను నాయక్, రంజిత్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

# అంతా కవరింగే!

## ఒట్టి మాటలే తప్ప ప్లాస్టిక్ నిషేధం నై




- నిషేధం... కాగితాల్లోనే పదిలం
- గ్రామాల్లో విచ్చలవిడిగా విక్రయాలు..
- ఏ షాపులో చూసినా ప్లాస్టిక్ కవర్లే దర్శనం
- నిబంధనలకు విరుద్ధంగా వినియోగం
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- తనిఖీలు చేయడంలో నిర్లక్ష్యం..
- పర్యావరణానికి పొంచిఉన్న ప్రమాదం

**పర్యావరణానికి ప్లాస్టిక్ పెనుభూతంగా మారింది. ప్లాస్టిక్ కవర్లు మొదలు వాటితో చేసి వస్తువుల విక్రయం వినియోగానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు ప్రతి ఒక్కరి జీవితంలో ప్లాస్టిక్ బాగం అయిపోతుంది దీంతో జనారోగ్యానికి పర్యావరణానికి పెనుముప్పుగా మారింది పలు కూరగాయలు టిఫిన్ భోజనం ఏది? తేవాలన్న ప్లాస్టిక్ కవర్ కావాల్సిందే ప్లాస్టిక్ లేనిదే ఏ సరుకు తెచ్చుకోలేం పరిస్థితి ప్లాస్టిక్ నిషేధం విధించిన అవగాహన కల్పించిన వెల్దుర్తి మండల కేంద్రంలో ఫలితం ఇబ్బడి ముబ్బడిగా వాడడం తర్వాత ఎక్కడపడితే అక్కడ పడేయడంతో పట్టణంలో చెత్తకుండీ నాళాలు సైతం పాలిథిన్ కవర్లతో నిండిపోతున్నాయి ఫలితంగా ప్రజారోగ్యానికి పర్యావరణానికి ప్రమాదకరంగా మారుతున్నాయి దీనిపై సిరి ప్రత్యేక కథనం.**

**వెల్దుర్తి , (సిరి న్యూస్)**

వెల్దుర్తి మండల వ్యాప్తంగా అలాగే గ్రామాలతో పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వినియోగం జరుగుతుంది. ప్లాస్టిక్ కవర్లు వస్తువులను వ్యాపారులు విచ్చలవిడిగా విక్రయిస్తుండగా వినియోగదారులు సైతం వాటిని విరివిగా వాడుతున్నారు ప్రతిరోజు చెత్తా సేకరణలో సగానికంటే ఎక్కువ ప్లాస్టిక్ వస్తువులే లభిస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకం ద్వారా అనేక ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని ప్రజలకు తెలిసినప్పటికీ అనివార్యం గా ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ తయారు చేసిన వస్తువులను వాడుతున్నారు తద్వారా ప్రజలు క్యాన్సర్ తో పాటు పలు దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది.



### నిబంధనలకు విరుదంగా

మండల పరిధిలో పదుల సంఖ్యలో హోల్సేల్ విక్రయ షాపులు ఉన్నాయి. వాటి నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 120 మైక్రాండ్ల మందం కలిగిన ప్లాస్టిక్ కావాలని మాత్రమే విక్రయించాలి. కానీ కొందరు వ్యాపారులు 120 మైక్రాన్ల మందం ఉన్నట్లు నక్లి ముద్ర వేసి మరి కావాలని యదేచ్చంగా విక్రయస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మరికొందరు అధికారుల అండదండలతో ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఇలా ప్రతిరోజు దుకాణాల నుండి కేజీల కొద్దీ ప్లాస్టిక్ విక్రయాలు జరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు అని విమర్శలు వస్తున్నాయి.

### పట్టించుకోని అధికారులు

ఇక్కడి నుంచి గ్రామీణ ప్రాంతాలతో మటన్ షాపులు చికెన్ షాప్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కూరగాయలు విక్రయ వ్యాపారులకు కిరాణా షాపులకు సప్లై అవుతున్నాయి అడ్డగోలుగా ప్లాస్టిక్ విక్రయలు జరుగుతున్న ఏ అధికారి కన్నెత్తి చూడకపోవడంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సింగిల్ యూస్ బ్యాగులు వాడాలని సిబ్బంది అవగాహన కల్పించకపోవడంతో ప్లాస్టిక్ వాడకం విచ్చలవిడిగా మారింది. గతంలో ప్లాస్టిక్ నిషేధం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టేవారు. దుకాణాలలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తూ భారీగా పైన్లు వేయడం ద్వారా ప్లాస్టిక్ పై ఉక్కు పాదం మోపేవారు. దీంతో అప్పట్లో కొంతమేరకు నియంత్రణ జరిగింది. అయితే అధికారుల తనిఖీలు నిలిచిపోయాయి దీంతో పరిస్థితి ఎప్పటిలాగే తయారయింది. అయితే కొన్ని చికెన్ మటన్ దుకాణాలలో వ్యాపారులు ప్లాస్టిక్ కు దూరం అంటు న్నారు తమ కొనుగోలుదారులకు పేపర్ కవర్లు, క్లాత్ సంచుల్లో, మాత్రమే వస్తువులను ఇస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు షాపు యజమాని ప్లాస్టిక్ బ్యాన్ చేశాడు కస్టమర్లు టిఫిన్ బాక్స్ తెచ్చుకోవాలని బ్యానర్ కూడా ఏర్పాటు చేయడం విశేషం ఇలా ప్రతి షాపు యజమాని ఉండాలన్న అభిప్రాయం అందరిలోనూ వ్యక్తం అవుతుంది. ఇకనైనా అధికారులు మేలుకొని ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను కట్టడి చేయాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



# సామాజిక తెలంగాణ సాధనే మా లక్ష్యం

- మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలి
- తెలంగాణలో ప్రశ్నించే గొంతుకగా జాగృతి పనిచేస్తుంది

**మెదక్ ప్రతినిధి, నవంబర్ 15(సిరి న్యూస్ )** సామా జిక తెలంగాణ సాదనే లక్ష్యంగా తెలంగాణ జాగృతి ముందుకు సాగుతుందని తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం కుచన్ పల్లి, బూర్గుపల్లి, రాజ్ పేట, వాడి, డూప్ సింగ్ తండా లలో పర్యటించి ప్రజలు, రైతులు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెదక్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలపా లని ఈ ప్రాంత ప్రజల డిమాండ్ ఉందని, వారి డిమాం డే మా డిమాండ్ అన్నారు. తెలంగా లో ప్రశ్నించే గొంతుకగా జాగృతి పనిచేస్తుందని స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు.గ్రూప్స్ ఉద్యోగాల్లో అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. జిల్లాలో రెండే నియోజకవర్గా లు ఉన్న సరే చాలా సమస్యలు ఉన్నాయన్నారు.ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైన పిల్లలు, వృద్ధులను బాగా చూసుకుంటే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నా రు. రెడ్డిపల్లి లో రైతుల బాధలు వర్ణానాతీతంగా ఉన్నా యి. ఆర్ఆర్ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు మూడు విడతల వారీగా డబ్బులు ఇస్తామని కలెక్టర్ చెప్పారు. అలా అయితే ఎకరాకు కోటి రూపాయలు చొప్పున మూడు విడతలుగా ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. మెదక్ చర్చికి 100 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. పిల్లి కొట్టల దగ్గర డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించామని అక్కడి కేసీఆర్ కాలనీ పేరును బాబా కాలనీగా మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఫిబ్రవరి వరకు సీఎంకు సమయం ఇస్తున్నామని, అప్పట్లోగా వారికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే నిరసనగా మేమే రోడ్లు వేసి ఇళ్లు కడుతామన్నారు. ఈ సమావేశం లో తెలంగాణ జాగృతి నాయకులు ఇస్మాయిల్,రమేష్ గౌడ్, మంగ విజయ్, నరేష్, భగవాన్ పాల్గొన్నారు






# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులను ఉపయోగించుకోవాలి

- అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు ఓరియంటేషన్ తరగతులు
- పటాన్ చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వద్లూరి శ్రీనివాస్

**పటాన్ చెరు, నవంబర్ 15 (సిరి న్యూస్)** : ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే అన్ని కార్యక్రమాలు విద్యా సంబంధిత కార్యక్రమాలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వద్లూరి శ్రీనివాస్ అన్నారు. శనివారం నాడు స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ లో 2025-26 సంవత్సరానికి మూడు సంవత్సరాల బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో చేరిన 270 మందికి ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ఆయన ఈ రోజు ప్రారంబించారు. ఈ సందర్భంగా నియమ నిబంధనలకు సంబంధించిన కోర్సు వివరాలు ఈ ఓరియంటేషన్ కోర్సుల్లో విద్యార్థులకు వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వద్లూరి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఆదివారం తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, రెగ్యులర్ విద్యార్థులతో సమానంగా చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించుకొని జీవితంలో ఎదగాలని సూచించారు. ఓపెన్ యూనివర్సిటీ చదువులు మధ్యలో ఆపి వేసిన, అనేక కారణాల వల్ల ఉన్నత విద్యలకు దూరమైన విద్యార్థులకు డిగ్రీలను చదువుకునే అవకాశం ఇవ్వడానికి యూనివర్సిటీ కృషి చేస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాకుండా మారుతున్న కాలానికి అనుకూలంగా విద్యార్థులు డిగ్రీకి సంబంధించిన విజ్ఞానమే కాకుండా నైపుణ్యాల అభివృద్ధి సంబంధించిన అదనపు తరగతులను కూడా నిర్వహించడానికి యూనివర్సిటీ ముందుకు వస్తుందని తెలిపారు. దానివల్ల మార్కెట్లో ఎప్పటికప్పుడు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని భవిష్యత్తులో ఆ ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన కో ఆర్డినేటర్ డాక్టర్ నోముల యోగిబాబు మాట్లాడుతూ.. ఓపెన్ యూనివర్సిటీ పటాన్ చెరు సెంటర్లో ఓపెన్ యూనివర్సిటీ తరగతుల వివరాలు కోర్సుల వివరాలు పరీక్షల వివరాలు ఫీజుల వివరాలు, యూనివర్సిటీకి సంబంధించిన కరికులంకు సంబంధించిన ఇతర విషయాలను వివరిస్తూ యూనివర్సిటీ వెబ్ సైట్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోర్సు కౌన్సిలర్లు డాక్టర్ కృష్ణమూర్తి, ప్రశాంత్, రాజేశ్వరి, సువర్ణ లు విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

# తల్లిని హతమార్చిన తనయుడు



**జహీరాబాద్ నవంబర్ 15 ( సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బడంపేటలో దారుణం చోటు చేసుకుంది. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వడం లేదని కన్నతల్లిని కుమారుడు హత్య చేశాడు. ఇంట్లో నిద్రిస్తున్న తల్లి బండమీది గోప్యమ్మ (51)ను కుమారుడు బాలరాజు(31) తలపై గొడ్డలితో కొట్టి హతమార్చాడు. కుమారుడు దారుణంగా కొట్టడంతో గోప్యమ్మ అరుపులు వేయడంతో బాలరాజు అక్కడ నుంచి పరారయ్యాడు. గత కొన్నాళ్లుగా ఏ పని చేయకుండా బాలరాజు జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిస అయినట్లు పోలీసుల విచారణలో తేలింది. మృతదేహాన్ని జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించి ఘటనపై కోహీర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్




**జహీరాబాద్, నవంబర్ 15 (సిరి న్యూస్)** : జహీరాబాద్ లో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. పట్టణంలోని భారత్ నగర్ కాలనీలో డీఎస్పీ సైదా నేతృత్వంలో పోలీసులు ఇంటింటి తనిఖీలు చేపట్టారు. జహీరాబాద్, సంగారెడ్డి సబ్ డివిజన్ పోలీసు అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ శివలింగం సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ మరియు సిబ్బంది హాజరై కాలనీ కుటుంబాల సమాచారాన్ని సేకరించారు. సోదాల్లో భాగంగా పోలీసులకు ఓ వ్యక్తి వద్ద ఎయిర్ గన్, దుప్పి కొమ్ములు లభ్యమయ్యాయి. ముమ్మర తనిఖీల్లో సరైన పత్రాలు లేని 32 బైకులు, 14 ఆటోలు, రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. జహీరాబాద్ పట్టణ శివారులోని పరిశ్రమల్లో పని కోసం వచ్చే వ్యక్తులకు గుర్తింపు కార్డు లేకుండా ఎవరు అద్దెకు ఇవ్వకూడదని సూచించారు.

# పటాన్‌చెరు సర్కిల్ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

- పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్







**పటాన్ చెరు, నవంబర్,15,(సిరి న్యూస్)** : ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆదేశాల మేరకు శాంతి-భధ్రతలే ప్రథమ కర్తవ్యము గా బావించి, జిల్లా వ్యాప్తంగా ప్రజా శాంతికి భంగం కలిగించే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా కమ్యూనిటీ కాంటాక్ట్, నాకా బందీ వంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నాము పటాన్ చెరు డీ ఎస్ పీ ప్రభాకర్ అన్నారు. ఇందులో భాగంగానే జిల్లా ఎస్పీ గారి ఆదేశానుసారం -పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీ, రామేశ్వరం బండా గ్రామంలో ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు చెందిన వలసదారులు అధిక సంఖ్యలో నివాసం ఉంటున్నారని, తెల్లవారు జామున కార్డాన్ సెర్చ్ చేపట్టారు. వివిధ రాష్ట్రాల, జిల్లాలకు చెందిన వ్యక్తులు నివసించడం వలన నేరస్తులు తలదాచు కొనే అవకాశం ఉంటుందని, ఈ ప్రదేశంలో దొంగిలించిన ఆస్తులు, అనుమానాస్పద వస్తువులు నిల్వ చేయడానికి అవకాశం ఉంటుందని, పటాన్ చెరు డిఎస్పీ ప్రభాకర్ ఆధ్వర్యంలో సుమారు 220 మంది పోలీసులతో మొత్తం కాలనీని 4 భాగాలు అవుటర్ కార్డన్లు, హోల్డింగ్ పాయింట్, కట్-ఆఫ్ పాయింట్లు, శోధనా బృందాలుగా విభజించి, శనివారం నాడు ఉదయం 4.30 గంటలకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్చ్ లో 205 మంది అనుమానితులను పాపిలాన్ డివైజ్ ద్వారా పరీక్షించి, అందులో 4-వ్యక్తులు గతంలో నేర చరిత్ర గల వ్యక్తులను గుర్తించడం జరిగిందన్నారు. 62-మోటార్ సైకిళ్లు, 17-ఆటోలు, ఒక కారు అనుమానాస్పదంగా స్వాధీనం చేసుకొని, 15-వాహనాలకు జరిమానా విధిస్తూ, 17-వాహనాల పెండింగ్ చలాన్లు క్లియర్ చేయించడం జరిగిందన్నారు.

# సమైక్యతను చాటే వన భోజనాలు





**పటాన్ చెరు, నవంబర్ 15 (సిరి న్యూస్)** : నేటి సమాజంలో వ్యక్తులు సమూహాల మధ్య వన భోజనాలు సమైక్యత ను చాటి చెబుతున్నాయని స్థానిక శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన ఇంద్రేశం మున్సిపల్ పరిధి లోని ఐనోలు గ్రామం లో పటాన్ చెరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధి లోని ఆర్యవైశ్యుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, బండి శంకర్, ఆర్యవైశ్య సంఘం పటాన్ చెరు అధ్యక్షులు రామ్మోహన్, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.




# ప్రతి తల్లి పిల్లవాడికి ధైర్యాన్ని ఇవ్వాలి

- పర్యావరణాన్ని రక్షించుటలో ప్రతి భారతీయ మహిళ పాత్ర
- పేటలో సప్త శక్తి సంఘం కార్యక్రమం

**సదాశివపేట, నవంబర్ 15 (సిరి న్యూస్) :** సదాశివపేటలోని బసవ సేవా సదన్ లో సప్త శక్తి సంఘం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త అనితాదేవి, నిర్మల రాజ్ కుమారి, సంగమణి సభా అధ్యక్షులు, దీప ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మమతా ప్రతి పిల్లవాడికి అడుగడుగునా ఎదురయ్యే సమస్యకి జీవితంలో ఎంతో కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని ప్రతి తల్లి పిల్లవాడికి నేర్పించాలి. అలాగే ప్రతి పిల్లవాడికి మొదటి గురువు తల్లి అని సప్త శక్తి సంఘం అంటే ఒక స్త్రీలో ఏడు శక్తులు ఉంటాయని తెలిపారు. ఆర్ఎస్ఎస్ యొక్కముఖ్య సిద్ధాంతాన్ని ప్రతి తల్లి చేతుల మీదుగా ఆరంభం అవుతుంది అని తెలిపారు. అనిత దేవి మాట్లాడుతూ మహిళలోని శక్తిని బయటకు తేవడానికి ఇది ఒక చిన్న ప్రయత్నం ఆర్ఎస్ఎస్ 99 సంవత్సరములు పూర్తి చేసి 100 సంవత్సరంలోకి అడుగు పెట్టింది. సప్త శక్తి సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం స్త్రీలలో ఉన్న శక్తులను చైతన్య పరచడం భారతీయ స్త్రీ చైతన్య శక్తి శ్రీ ఒక కుటుంబాన్ని కాపాడే శక్తి అలాగే స్త్రీ అనేక పాత్రలు పోషిస్తుంది. అంటే తల్లిగా కూతురుగా భార్యగా అనేక విధాలుగా అనేక పాత్రలను పోషిస్తుంది. సప్త శక్తులు ఏడు అని. కీర్తి, ధనం,వాక్కు, శృతి, మేధ,ధృతి, క్షమ అని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుటలో ప్రతి భారతీయ మహిళా పాత్ర ఉంటుంది అని తెలిపారు. నిర్మల రాజ్ కుమారి తల్లి గాని, చెల్లి గాని ఎవరైనా కావచ్చు ప్రపంచంలోనే గొప్ప శక్తులని ప్రపంచంలో ఎక్కడైనా ఏ ఆడపిల్ల కనిపించిన తల్లిలాగ సోదరిలాగా భావించాలని ఆడపిల్లలను ఎక్కడ తక్కువగా చేసి చూడకూడదని దేశంలో అన్ని రంగాలలో ఆడపిల్లలు రాణించేలా ప్రతి తల్లి చూడాలని జీజబాయి తన కొడుకు శివాజీకి ఇంట్లోనే ఒక గురువుగా ప్రతిరోజు మంచి విషయాలను నేర్పించింది 16 వ ఏటా తన తల్లి కోరిక మేరకు శివాజీ ఒక దేవాలయాన్ని ధ్వంసం కాకుండా కాపాడాడు. శివాజీకి జీజబాయి యుద్ధనీతి, ఆడవారి పట్ల గౌరవం నేర్పించింది. సంగమని సప్తశక్తి సంఘం అనే పేరు వింటే ఒక రకమైన ధైర్యం కలుగుతుందని, శిశు మందిర్ అంటే సంస్కారంతో విద్య నేర్పే పాఠశాల అని ఏడు లక్షణాలు ప్రతి మహిళలో ఉన్నాయని స్త్రీ తలచుకుంటే ఏదైనా చేయగలరని తెలిపారు. ఆధ్యాత్మిక సినిమాలు, ప్రవచనాలు చూపించడం తల్లుల బాధ్యత అని తెలిపారు. అనితా దేవి, నిర్మల రాజకుమారి, అపర్ణ పాటేల్, సంగమణి, నిర్మల, స్వరూప శాలువతో సన్మానం చేసి తాంబూలాన్ని ఇచ్చారు. చివరికి ఈ కార్యక్రమం, సంకల్పంతో 225 మంది మాతృ మూర్తులతో విజయవంతంగా ముగిసింది

## జాతీయస్థాయి పోటీలో

- ఇండియన్ పికిల్ బాల్ నేషనల్స్-2025లో అద్భుత ప్రతిభ చాటిన ఆశ్రిత రాజు దాట్ల

# గీతం విద్యార్థికి బంగారు పతకం




Karnataka Pickleball

Priya Saibala Goodness of Millets

INDIAN PICKLEBALL ASSOCIATION SAI

INDIAN PICKLEBALL NATIONALS BENGALURU | NOV 13-16

WINNER CERTIFICATE

THIS CERTIFICATE IS AWARDED TO

DATLA ASHRITHA RAJU (TELANGANA)

For winning the **U-18 Girls State Team Event** at the Indian Pickleball Nationals 2025, organized by the **Indian Pickleball Association**. For the love of the game and the pursuit of excellence.

Pravruth BH, Tournament Director

Kunal Pokharna, Chief Referee

PLAYO SPRENTZO ARENA SPORTS INFRA EASYBITES HYDERABAD PICKLEBALL LEAGUE JGI THE SPORTS SCHOOL HNDRD TDoM Bindu PICKLEBALL NOW Franklin HOSMAT HOSPITALS WR Margadarsi

**పటాన్ చెరు, నవంబర్ 15 (సిరి న్యూస్) :** భారతీయ పికిల్ బాల్ జాతీయ పోటీ-2025లో 18 ఏళ్ల లోపు బాలికల రాష్ట్ర జట్టు ఈవెంట్ లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు లోని బీ.ఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు దాట్ల అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని గెలుపొందింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ టోర్నమెంటు ను భారతీయ పికిల్ బాల్ అసోసియేషన్ బెంగళూరులో ఈనెల 13 నుంచి 16 వ తేదీ వరకు నిర్వహిస్తోంది. కర్ణాటక పికిల్ బాల్, ప్రియా ఉత్పత్తిసబాలా (మిల్లెట్ల తో తయారీ), ఇండియన్ పికిల్ బాల్ అసోసియేషన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ ఛాంపియన్ షిప్, దేశవ్యాప్తంగా ఉన్న అగ్రశ్రేణి యువ ప్రతిభను ఒక చోట చేర్చింది. ఈ పోటీలో అసాధారణ నైపుణ్యం, క్రీడా స్ఫూర్తి, అంకిత భావాన్ని ప్రదర్శించిన ఆశ్రితకు డైరెక్టర్ ప్రవృత్ బి.హెచ్., చీఫ్ రిఫరీ కునాన్ పోఖామా సంతకాల తో కూడిన ప్రశంసా పత్రం తో పాటు బంగారు పతకాన్ని ఇచ్చి సత్కరించారు. ఆశ్రిత సాధించిన అత్యుత్తమ విజయానికి గీతం సీనియర్ నాయకత్వం అభినందనలు తెలిపింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, క్రీడల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తదితరులు జాతీయ వేదికపై గీతం తరఫున అద్భుతంగా ప్రాతినిధ్యం వహించి, విశ్వ విద్యాలయానికి గర్వకారణంగా నిలిచినందుకు ఆమెను ప్రశంసించారు. క్రీడా రంగంలో ఆమె నిరంతరం రాణించాలని వారు అభిలషించారు.

# కమలం నుంచి సొంతగుటికి



**హత్నూర, నవంబర్ 15,(సిరి న్యూస్) :** హత్నూర మండలం బోర్పట్ల గ్రామానికి చెందిన గునుకుంట్ల కమలాకర్ కమలం నుండి తెలంగాణ జాగృతి సంస్థలో చేరుతున్నట్టు ఆయన తెలిపాడు.శనివారం ఆయన వివరిస్తూ గతంలో భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసి అనంతరం జాగృతి రాష్ట్ర నాయకుల ఆహ్వానంతో కల్వకుంట్ల కవిత మెదక్ లో తనకు రాజకీయ భవిష్యత్తును అందించిన తెలంగాణ జాగృతి 2012 సంవత్సరం నుండి మొదలుకొని 2013 సంవత్సరంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం హత్నూర మండల అధ్యక్షునిగా తదనంతరం నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ గా 2016లో 2020లో సంగారెడ్డి జిల్లా విద్యార్థి అధ్యక్షునిగా ఎన్నికైనందున జాగృతి తనకు రాజకీయంగా ఎంతగానో భవిష్యత్తును ఇచ్చిందని దానికి కృతజ్ఞత గా జాగృతి సంస్థలో బీజేపీ నుండి సొంతగుటికి మళ్లీ చేరడం సంతోషకరమని అన్నాడు.



అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ఆందోల్ గ్రామంలో ఉన్న భూనీళ సామేత రంగ నాథ స్వామి దేవాలయంలో దీపోత్సవం ఘనంగా జరిగింది. ఈ దీపోత్సవంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దీపాలను వెలిగించి కన్నులారా దర్శించి ఆనందించి స్వామివారినీ దర్శించుకున్నారు. రంగనాథ స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి కుటుంబం పైన ఉండాలని మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, ఆలయ పూజారి చిదిరే శ్యామల శర్మ, తోట్ల రామకృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ రొయ్యల శ్రీనివాస్, ప్రశాంత్ ,సందీప్, రంగనాథ స్వామి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అందోల్, నవంబర్ 15 (సిరిన్యూస్) :**

# ఘనంగా లక్ష బిల్వార్చన కార్యక్రమం





**అమీన్ పూర్, నవంబర్ 15, (సిరి న్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధి లోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో కార్తీక మాసం ఏకాదశి సందర్భంగ లక్ష బిల్వార్చన కార్యక్రమం భక్తిశ్రద్దల మధ్య అత్యంత వైభవంగ నిర్వహించారు. ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ప్రహ్లాద్ శర్మ వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఈరోజు కార్తీక ఏకాదశి రోజున మోహన్‌రావు కుటుంబ సభ్యులు విశేష భక్తితో నిర్వహించే లక్ష బిల్వర్చన కార్యక్రమం మరింత భక్తుల రద్దీతో కొనసాగింది. ఈ కార్యక్రమం ఏర్పాట్లను ఈవో శశిధర్ గుప్త పర్యవేక్షణలో జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, లక్ష్మీకాంతరావు, చంద్రశేఖర్ ఎప్పటికప్పుడు ఎలాంటి అవకతవకలు ఏర్పడకుండ పర్యవేక్షించారు. ఆలయంలో బిల్వార్చన సందర్భంగ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కూడా ఘనంగ నిర్వహించారు, అనంతరం భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని అందుకుని, దేవాలయ ప్రాంగణం అంతా ఓం నమశ్శివాయ అంటు భక్తి పారవశ్య వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# లింగైక్య జగద్గురు విరూపాక్షనంద పుణ్యస్మరణోత్సవం



**సదాశివపేట, నవంబర్ 15 (సిరి న్యూస్) :** నిరంజన ప్రణవ స్వరూపులు లింగైక్య జగద్గురు నీలకంఠ మహాస్వాముల ఆదేశానుసారముగా సదాశివపేట సంస్థాన పెద్దమఠంలో డా.శాంతలింగ మహాస్వాములవ దుదుని ఆలంపల్లి మఠం సమక్షమంలో షటస్థల ధ్వజారోహణ, భక్త మహేశ్వరులకు శివదీక్ష నిర్వహించడం జరిగింది. పూజ్య గురువులు గద్దిగెకు మహా న్యాస పూర్వకముగా రుద్రాభిషేకము, సహస్రబిల్వార్చన, మంత్రపుష్పం, నైవేద్యం, మహా మంగళహారతి, మహాప్రసాద వితరణ నిర్వహించడం జరిగిందని పెద్ద మఠం లింగానంద్ స్వామి అన్నారు. ముఖ్య అతిథులు పూజ్య గురువర్యులు శివయోగి శివాచార్య మహాస్వాములు తంగడపల్లి. పూజ శ్రీ అవధూత దత్తగిరి మహారాజ్ బద్దిపూర్. మహంతయ్య స్వామి, తెలంగాణ దేవాలయ ధర్మాదాయ శాఖ, గందిగె రాజు అధ్యక్షులు వీరశైవ సమాజం, ఎడ్లబజార్. చీల మల్లన్న అధ్యక్షు లు వీరశైవ సమాజం, చౌకి మఠం .అర్చక పురోహితులు జంగం మహేష్ స్వామి, అనిమిశెట్టి జయప్రకాష్, చందు స్వామి, అంభ్రాది రాచన్న, పలు వీరేశం, సమస్త రక్త బృందం పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

▪ భర్త కుమారునికి, తీవ్ర గాయాలు



**చేగుంట నవంబర్ 15 (సిరి న్యూస్) :** జాతీయ రహదారి 44 (NH44) పై జరిగిన దారుణ రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన మహిళ మృతిచెందగా, భర్త, ఆరేళ్ల కుమారుడు తీవర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనతో తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన పాటి చందూ, ఆయన భార్య పాటి లక్ష్మీ, చిన్నారి తనయ్ (6) శనివారం మాసాయిపేట మండలం రామంతాపూర్లోని జాన్ స్కూల్కు వెళ్లి ఫీజులు చెల్లించుకుని, తిరిగి తమ గ్రామానికి వస్తున్నారు. ఈ సమయంలో, వెనుక నుండి వచ్చిన కంటైనర్ లారీ బైక్ను ఢీకొనడంతో తీవ్ర ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనలో





పాటి లక్ష్మీ అక్కడికక్కడే మృతిచెందగా, చందూకు తలకు తీవ్ర గాయాలు, చిన్నారి తనయకు కూడా గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ పైలెట్ భాను సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన తండ్రి, కుమారుడిని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తూప్రాన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కొల్లూరు సర్వీస్ రోడ్డు సమస్యను పరిష్కరించాలి

▪ నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీధర్





**పటాన్ చెరు, నవంబర్ 15 (సిరి న్యూస్) :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని ఔటర్ రింగ్ రోడ్డు ఎక్సిట్ నెంబర్ 2 వద్ద గల సర్వీస్ రోడు సమస్యను పరిష్కరించాలని నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ కోరారు. నిరంతరం లక్షలాది మంది ఉద్యోగులు ప్రజలు ఈ రోడ్డు గుండా ప్రయాణిస్తారని అక్కడ సర్వీస్ రోడ్డు, రైల్వే ఒవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగు తుండటం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్గం గుండా ప్రయాణించే సమయంలో రద్దీ ఎక్కువగా ఉన్నా ఏదైన కారణం చేత వాహనాలు చెడిపోతే పెద్ద ఎత్తున ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ఉద్యోగులు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు సానిక ప్రజా ప్రతినిధులు స్పంధించి సర్వీస్ రోడ్డు పనులను పూర్తి చేయించాలని మెట్టు శ్రీధర్ డిమాండ్ చేశారు.

# టీఆర్ టీఎఫ్ మండల అధ్యక్షుడిగా జగన్ లాల్ ఎన్నిక



**చేగుంట, నవంబర్ 15 (సిరి న్యూస్) :** టిఆర్ టిఎఫ్ చేగుంట మండల అధ్యక్షులుగా కే జగన్ లాల్, ప్రధాన కార్యదర్శిగా దేవరాజ్, ఎన్నికయ్యారు వీరి ఎన్నిక పట్ల టిఆర్ టిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మెంగర్తి ప్రణీద్ కుమార్ అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రణీద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమ స్పూర్తితో ముందుకు టీ అర్ టీ ఎఫ్ నడుస్తుందని.మండలం ఉన్న ఉపాధ్యాయ మిత్రులంతా, టిఆర్ టిఎఫ్ ను అందరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియచేసారు, అధ్యక్షులు జగన్ లాల్ మాట్లాడుతూ.. మాపై నమ్మకముంచి భాద్యతలు అప్పగించినందుకు, జిల్లా అధ్యక్షులకు, మాకు సహకరించిన, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల శ్రేయస్సుకై, తమ వంతు భాధ్యత నెరవేరుస్తామని హామీ ఇచ్చారు, జిల్లా కౌన్సిలర్ లుగా వి వెంకన్న, అబ్దుల్ రషీద్, శ్రీనివాస్, ఎన్నికయ్యారు.

# స్వాధీన పరుచుకున్న ఇసుక డంప్ బహిరంగ వేలం



**నార్సింగి, నవంబర్ 15 (సిరి న్యూస్) :** సహాయక డైరెక్టర్, మైన్స్ & జియాలజీ, మెదక్ ఆదేశాల మేరకు మండల కేంద్ర శివారులో ఈ నెల 14 న స్వాధీనం చేసుకున్న ఇసుక ను బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ గ్రేస్ బాయి ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా నిల్వ చేసి ఉంచిన దాదాపు 15 ట్రాక్టర్ల ఇసుక డంప్ కు ఈ నెల 17 సోమవారం నాడు మధ్యాహ్నం 1:30 గం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇసుక వేలంలో ఆసక్తి ఉన్న వారు పాల్గొన వచ్చని అని గ్రేస్ బాయి తెలిపారు.



# ప్రత్యేక పూజలు, అన్నదానం

**కౌడిపల్లి, నవంబర్ 15 (సిరి న్యూస్)** : మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శని వారం పురస్కరించు కుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్ర మాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసా లను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పెట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు, తిరుపతి రావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గుమ్మల వెంకయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాంలో భాగ స్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ



# ట్రిపుల్ ఆర్ రింగ్‌రోడ్డు రైతుల అకౌంట్స్ లోకి డబ్బులు

**తూప్రాన్ నవంబర్ 15 (సిరి న్యూస్)**: తూప్రాన్ ఆ ర్డీ ఓ కార్యాలయంలో గురువారం రోజు రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న రీజనల్ రింగ్ రోడ్ RRR గా వాడుకలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే కు సంబంధించిన భూసేకరణ పనులు చివరి దశకి చేరుకున్నాయి రైతుల అకౌంట్స్ లో డబ్బులు జమ చేయడం జరుగుతుంది ఇప్పటికే 178 మంది రైతుల ఖాతా లో 13 కోట్ల రూపాయలు జమ చేశామని ఆర్.డి.ఓ జయచంద్రా రెడ్డి అన్నారు గ్రామాల వారిగా తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి గ్రామంలో 76 వెంకటయిపల్లి లో 88 దాతార్ పల్లి 2 కిష్టాపూర్ గ్రామంలో లో 1 మరియు వట్టూర్ గ్రామంలో 11 మంది రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యాయి.. డబ్బులు పడని రైతులు ఆందోళ చెందాల్సిన అవసరం లేదని త్వరలో తమ బ్యాంకు ఖాతాలో కూడా డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు, ఇప్పుడు 2022 నాటి రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ మార్కెట్ ధరల ప్రకారం 2013 నాటి భూసేకరణ చట్టం ప్రకారం నిర్ణయించిన నష్ట పరిహార ధరకు డబ్బులు జమ అవుతున్నాయని 1956 నాటి కేంద్ర రహదారులు చట్టం ప్రకారం భూయజమనులు ఇట్టి ధర నిర్ణయం పై ఆర్బిట్రేషన్ కోసం జిల్లా కలెక్టర్ కు దరఖాస్తులు అందించారని ఇట్టి దరఖాస్తు లను త్వరలో విచారించి కలెక్టర్ గారు పెంచే నష్ట పరిహారం రెండో విడతగా వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందనిళ తెలిపారు ఆర్డిఓ జయచంద్రా రెడ్డి తో పాటు సీనియర్ అసిస్టెంట్లు లక్ష్మణ రావు నాగరాజు నర్సింహారెడ్డి స్టాఫ్ పాల్గొన్నారు..



# వ్యక్తి అదృశ్యం



**చేగుంట, నవంబర్ 15 (సిరి న్యూస్)** : చేగుంట మండలం చిన్న శివునూరు గ్రామానికి చెందిన కుక్కదువ్వ ఎల్లం( 37) తన మానసికంగా ఆరోగ్యం బాగాలేదు , తాను గురువారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు, బంధువులు చుట్టుపక్కల ఎంత వెతికిన కనిపించలేదు, దీంతో తండ్రి పోతరాజు బుదయ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు తెలుపు రంగు ప్యాంటు షర్టు ధరించినాడు అని కుటుంబ సభ్యులు తెలిపారు..

## ఉమ్మడి మెదక్ జిల్లా అథ్లెటిక్స్
# జట్టుకు మేనేజర్‌గా పీడీ భారతి



**పెద్ద శంకరంపేట నవంబర్ 15 సిరి న్యూస్)** : ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి 14 సంవత్సరాల లోపు బాల బాలికల అథ్లెటిక్స్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు మేనేజర్ గా భారతి ఎంపిక య్యారు. పెద్ద శంకరంపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పి.డి గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నన్ను ఎంపిక చేసిన జిల్లా విద్యాధికారి శ్రీమతి విజయ మరియు సహకరించిన మెదక్ జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహ కార్యదర్శి నాగరాజు మరియు ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి హరీష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కేతవత్ శంకర్ కుటుంబానికి ఆర్థికసాయం



**శివంపేట్ నవంబర్ 15 (సిరి న్యూస్)** : శివంపేట్ మండలంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండా లో కేతావత్ శంకర్ అనారోగ్యంతో మృతి చెందారు. మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు ద్వారా విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్ సురేందర్ రెడ్డి, మంజ తార్య, మాంజ్య, తార్య బాలునాయక్, జెల్ సింగ్, నర్సింగ్, గేమ్సింగ్, హరి, శ్రీనివాస్ జగన్, జనార్దన్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



తూప్రాన్ పోలీసులు శనివారం రోజు సెంట్ ఆర్నాల్డ్ స్కూల్ గ్రౌండ్ లో సర్కిల్ పరిధిలోని తూప్రాన్ మనోహరాబాద్ శివంపేట్ వెల్దుర్తి నాలుగు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లు సిబ్బంది పెరేడ్ కార్యక్రమం నిర్వహించారు.. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సిఐ రంగాకృష్ణ పోలీస్ పెరేడ్ కార్యక్రమంలో పలు సూచనలు చేశారు అన్ని వేళలా అలర్ట్ గా ఉండాలని అందుబాటులో ఉండాలని ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండాలి 100 కాల్ కు వెంటనే స్పందించాలని ఫిర్యాదు దారుని వదకు తొందరగా వెళ్లే ప్రయత్నం చేయాలి సమస్యను పరిష్కరించే విధంగా ఉండాలని పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారునితో మర్యాదగా నడుచుకోవాలని ఆదేశించారు అదేవిధంగా గంజాయి పేకాట బెట్టింగ్లు అక్రమ ఇసుక రవాణా పట్ల జాగ్రత్తగా ఉండాలని పెరేడ్ సందర్భంగా సూచనలు ఇచ్చారు తూప్రాన్ ఎస్ ఐ శివానందం మనోహరాబాద్ ఎస్ ఐ సుభాష్ గౌడ్ శివంపేట్ ఎస్ ఐ మధుకర్ రెడ్డి వెల్దుర్తి ఎస్ఐ రాజు సిబ్బంది పాల్గొన్నారు.. **తూప్రాన్ నవంబర్ 15 (సిరి న్యూస్)**:



# లారీ డ్రైవర్ అజాగ్రత్తతో వ్యక్తి మృతి

▪ తరచూ ప్రమాదాలు జరుగడంతో తహశీల్దార్ పరిశీలన

**నార్సింగి, నవంబర్ 15 (సిరి న్యూస్):** వరి లోడు కాంటా చేసుకుని వెనుక వైపుకు వస్తున్న లారీ వడ్లు ఆరబోసి సైకిల్ పై వస్తున్న వ్యక్తిని ఢీ కొట్టగా వ్యక్తి లారీ చక్రాల కింద పడి మరణించిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ బీమరి సృజన తెలిపిన వివరాల ప్రకారం శంఖాపూర్ లోని వడ్ల కొనుగోలు కేంద్రం నుంచి మండల కేంద్రంలోని తిరుమల రైస్ మిల్లు కు బయలు దేరింది. అక్కడ లారీ డ్రైవర్ లారీని అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా వెనుక వైపుకు నడుపుతూ రోడ్డు పై సైకిల్ పై వెళుతున్న పైతరి బాలయ్య (44) ను ఢీ కొని అతని పై నుంచి వెళ్ళింది. పై నుంచి లారీ వెళ్లడంతో బాలయ్య తల చిద్రమై, శరీరం చిద్రమై మృతుడి ని గుర్తు పట్టని విధంగా మారింది. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ ఘటనా స్థలం నుంచి పారిపోయాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పక్కకు తీసి మృతుని వివరాల కోసం ఆరా తీశారు. మృత దేహం పై ఉన్న ఆనవాళ్లతో మృతుని భార్య పైతరి రామవ్వ చనిపోయిన వ్యక్తి తన భర్త బాలయ్య అని ధృవీకరించింది. మృతుని భార్య రామవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సృజన తెలిపారు. ఇదిలా ఉండగా శనివారం ఉదయం ప్రమాదంలో మరణించిన బాలయ్య భార్య రామవ్వ తో పాటు ఎస్సీ కాలనీ వాసులు ప్రమాదం జరిగిన కూడలి లో తరచుగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, నివారణ చర్యలు తీసుకోవాలని తహశీల్లార్ గ్రేస్ బాయి కు వినతి పత్రం అందజేశారు. వారి దరఖాస్తు మేరకు తహశీల్దార్ గ్రేస్ బాయి, ఆర్.ఐ శ్రీధర్, జి.పి.ఓ నాగరాజు, ఈ.ఓ నాగభూషణం తో పాటు ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఆ స్థలంలో తరచూ ప్రమాదాలు జరుగుతూ ఉండడంతో అక్కడ విద్యుత్ దీపాలు అమర్చాలని, రోడ్డు వద్ద,




మూల మలుపు వద్ద గ్రావెల్ వేయాలని ఈఓ ను ఆదేశించారు. రోడ్డు పై వరి కాంటా నిర్వహించ వద్దని హెచ్చరించారు. దీంతో ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా రోడ్డుపై కాంటా ను నిలిపివేశారు. రోడ్డు పై ఉన్న గుంతల లో మట్టి వేయాలని ఈఓ నాగభూషణం కు సూచించారు. భవిష్యత్తు లో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ గ్రేస్ బాయి తెలిపారు.



# వరి కొయ్యలు కలియ దున్నితే రైతులకు మేలు

▪ వ్యవసాయ అధికారి భరత్ కుమార్

**నార్సింగి, నవంబర్ 15 (సిరి న్యూస్):** వరి కొయ్యల ను కాల్చడం వల్ల రైతులకు నష్టం కలుగుతుందని మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ అన్నారు. నార్సింగి గ్రామం లో క్షేత్ర స్థాయి పర్యటన లో వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ దాదాపు 80 శాతం వరి పంటల కోతలు పూర్తి అయ్యాయని, కోతల అనంతరం పొలాల్లో మిగిలి పోయే వరి కొయ్య లను కాల్చడం కంటే కలియ దున్నడం వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూమిలోని నేలకు మేలు చేసే సూక్ష్మ జీవులు, వాన పాములు చనిపోతాయని, పై పొరలో ఉండే సేంద్రియ కర్బనం తగ్గుతుందని అందువల్ల పంట దిగుబడి తగ్గే అవకాశం ఉందని వివరించారు. కాల్చడం వల్ల భూమి గట్టిపడి నీరు నిల్వ సామర్థ్యం తగ్గిపోయి క్రమేపి చౌడు భూమి గా మారుతాయి. కాల్చడానికి బదులు వరి కోసిన అనంతరం నీటిని పెట్టి ఎకరానికి 150 కేజి ల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్.ఎస్.పీ) వేసి 10-15 రోజుల



తరువాత రోటోవేటర్ రెండు సార్లు కలియ దున్నడం వల్ల వరి గడ్డి కుళ్ళి నేలలో సేంద్రియ కర్బనం స్థాయి పెరుగుతుందని అన్నారు. నేలలో నీటి నిలువ సామర్థ్యం పెరిగి, నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి స్థూల, సూక్ష్మ పోషకాలు పంటకు అంది దిగుబడి పెరుగుతుందని అన్నారు. పంట వ్యర్థాలు త్వరగా కుళ్ల డానికి రైతులు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా మార్కెట్ లో లభ్యమయ్యే వేస్ట్ డికంపోజ్ ద్రావణాన్ని చల్లుకుని, రోటొవేటర్ తో గాని లేదా కల్టివేటర్ తో కలియ దున్ని నట్లయితే సేంద్రియ కర్బనం పెరిగి సూక్ష్మ జీవులు, వాన పాముల సంతతి పెరిగి పంట దిగుబడికి దోహద పడతాయని అవగాహన కల్పించారు. పంట వ్యర్థాలను కాల్చి నట్లయితే పంటకు నష్టం తో పాటు, వాయు కాలుష్యం పెరిగి రైతుల ఇతరుల ఆరోగ్యం, పర్యావరణం దెబ్బ తింటుందని, కావున రైతులు వ్యర్థాలను కాల్చ వద్దని మండల వ్యవసాయ అధికారి భరత్ కుమార్ కోరారు.



మత్స్యకారుల ఉపాధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టింది.శనివారం మెదక్ మండలం ఔరంగాబాద్ గ్రామంలోని చెరువులు కుంటలలో మత్స్యశాఖ అధికారులు చేప పిల్లల పంపిణీ చేపట్టారు.ఈ సంవత్సరం భారీ వర్షాల కారణంగా అన్ని చెరువులు కుంటలు నిండుకుండలా ఉండడంతో గ్రామ మత్స్య సహకార సంఘం చైర్మన్ భీమరి శ్రీనివాస్,డైరెక్టర్లు సంఘ సభ్యుల చొరవ తో గ్రామం లోని అన్ని చెరువులు కుంటలకు చేప పిల్లలను వదిలారు. చేప పిల్లల పంపిణీ కి సహకరించిన మత్స్యశాఖ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్,భీమరి శ్రీనివాస్, కార్యదర్శి, సంఘం డైరెక్టర్లు సాయిలు రాములు నాగరాజు యాదగిరి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరి దేవాలయంలో కార్తీక సందడి

- పి,రమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కార్తీక దీపాలు



**శివంపేట నవంబర్ 15 (సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్లోళ్ల రమాదేవి తిరుపతిరెడ్డి పుణ్య దంపతుల సహకారంతో లక్షదీపర్చిన నిర్వహించారు. లక్ష కార్తీకదీప లు వెలిగించడంతో ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో వెలిగి పోతూ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చిన భక్తులకు పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్త పుణ్య దంపతులు, మరియు పట్లోళ్లరమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతులు. దర్శనమునకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అన్నపూర్ణాదేవి, గోవిందరాజ్ గుప్తా పుణ్య దంపతులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చేగుంట మండలం, పొలంపల్లి గ్రామ శివారులోని కామ్రేడ్ కేవల్ కిషన్ సమాధి వద్ద తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కవిత నివాళి అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.... జిల్లాలో ప్రజా విప్లవానికి చేయూతనిచ్చి ప్రజలకు అనుకూలంగా, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వాడు కేవల్ కిషన్. ముదిరాజు ముద్దుబిడ్డ కేవల్ కిషన్ అని అన్నారు. కెవల్ కిషన్ ప్రశ్నించడం నేర్పించడం, ప్రత్యక్షంగా ఎన్నికల్లో కూడా పోటీ చేయడం జరిగింది.బ్రతికి ఉన్నన్ని రోజులు నాకు ప్రజలే ముఖ్యమని అన్న కేవల్ కిషన్, కిషన్ వారి స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ బాటలు వేసేందుకు మేము కూడా ఉంటామని అన్నారు. వీరితోపాటు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

**చేగుంట నవంబర్ 15 (సిరి న్యూస్):**